


# KTR రాకతో కార్యకర్తల్లో నూతనోత్సాహం

బారాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాలేరు నియోజకవర్గ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశా నికి నేడు రాక సందర్భంగా కార్యకర్తల్లో నాయకుల్లో నూతన ఉత్తేజాన్ని నింపను న్నారు హాజర య్యేది పాలేరైన పార్టీ జిల్లా దిశ దశనూ మార్చే విధంగా ఆయన ప్రసంగం చేయనున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్ ఐ ఆర్ మరియు డిజిటల్ సభ్యత్వ కార్యక్రమం రాష్ట్రంలో నలు దిక్కుల గత కొద్దిరోజు లుగా ఆయన వివిధ నియోజకవర్గాల సమావేశాలకు హాజరవుతున్నారు దానిలో భాగంగా పాలేరులో మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఈనెల 17న కార్యక్రమం ను నిర్ణయించడంతో గత రెండు రోజులుగా పార్టీ కార్యకర్తలు రోడ్లన్నీటీ ఇరువైపులా పార్టీ జెండాలు తోరణాలతో ఫ్లెక్సీలు కటౌట్లతో ముస్తాబు చేశారు ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా ఉన్న ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అంతా జరుగుతుంది ఇప్పటికే ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయి పాలేరు నియోజకవర్గం లోని వివిధ బూతుల్లో నియామ కం కాబడ్డ బి ఎల్ ఏ లు డిజిటల్ సభ్యత్వం పూర్తి చేసేందుకు ఎంపికైన క్యాడర్ తో మరియు జిల్లాలో నియోజకవర్గ ఇన్చార్జిలు మాజీ శాసనసభ్యులు నేడు హాజరు కానున్నారు కేటీఆర్ గారి క్యాడర్ కి ఇచ్చే డైరెక్షన్స్ అన్ని నియోజకవర్గాల్లో ఆ స్థాయిలో కొనసాగా లని పార్టీ భావించింది అందులో భాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న పది నియోజకవర్గాల్లో పాలేరుకు హాజరుకానున్న కేటీఆర్ కేడర్లో నూతన ఉత్తేజాన్ని నింపేందుకు నేడు హెలికాప్టర్ ద్వారా జిల్లాలో అడుగుపెట్టనున్నారు సుశిక్షితులైన కార్యకర్తలే పార్టీకి కొండంత అండ పార్టీని ముందుకు తీసుకు వెళ్ళేందుకు నిబద్ధతగల పార్టీ కమిట్మెంట్తో పనిచేసే సుశిక్షితులైన కార్యకర్తలే పార్టీకి కొండంత అండగా నిలబడేందుకు భవిష్యత్తులో వీరితో శిక్షణా తరగతులను కూడా ఏర్పాటు చేయనున్నారు పార్టీ నిర్మాణంలో భాగంగా ఖమ్మం జిల్లాలో బూతు స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఈ రకమైన కార్యక్రమాన్ని మూడు నెలలపాటు విజయవంతంగా ముందుకు తీసుకువెళ్ళు ఉన్నారు 2028 నాటికి ఖమ్మం జిల్లాలో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ముందు మరియు ఇటీవల జరిగిన పరిణామాలు పార్టీలో చెత్త అంతా పోయి గట్టిగా ఉన్నక్కాడరు లీడర్లు నిలబడి ఉన్నారు ఇలాంటి అనుకూలమైన పరిస్థితుల్లో పార్టీని కంటికి రెప్పలా కాపాడుకునే లీడర్లను గుర్తించి సంస్థాగత ఎన్నికల మార్పు ద్వారా యువ రక్తాన్ని నింపేందుకు పార్టీ ఆ దిశగా ఆలోచనచేస్తుంది ఏ స్థాయి లీడర్ అయినా స్థానికంగా ఉన్న బూతులు మెజార్టీ రావడం కోసం వారితో పని చేయించే కార్యక్రమాన్ని పార్టీ ప్రతిష్టా త్మంగా తీసుకుంది రోజువారి ప్రజా సంబంధాలు రోజుకు ఉదయాన్నే కనీసం ఐదు కుటుంబాల్ని కలిసే విధంగా ప్లాన్ రూపొందిస్తోంది ఆ రకంగా వాళ్ళల్లో మమేకమై పనిచేసే నాయకత్వాన్ని గుర్తించి పార్టీ వారికే పగ్గాలు అప్పజెప్పనుంది ఈ దిశగా అడుగులేస్తున్న పార్టీకి జలసత్వాన్ని ఇచ్చేందుకు ఇలాంటి కార్యక్రమం దోహదపడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడంకాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఇటు సోషల్ మీడియా ప్రింటింగ్ ఎలక్ట్రాన్ మీడియా అటు ఫిజికల్ గా ప్రజలందరి సమీకరించి ఆందోళన కార్యక్రమాల ద్వారా నిరసనలు తెలియజేప్పే కార్యక్రమం ను పార్టీ స్పీడును పెంచనుంది ఈ నేపథ్యంలో ఆ దిశగా ప్లానును రూపొందించ నున్నారు జిల్లాలో పార్టీకి అండగా లీగల్ సెల్పార్టీ కార్యకర్తలు నాయకులు పెట్టిన కేసులు పై ఎప్పటి కప్పుడు పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన లీగల్ సెల్ తక్షణమే స్పందిస్తోంది దీనికి కన్వీనర్ గా ఉన్న తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ న్యాయవాది బిచ్చాల తిరుమలరావు వీరి బృందం ఆధ్వర్యంలో కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్నారు జిల్లాలో ప్రజా సమస్యలపై స్పందన ఖమ్మం జిల్లాలో ప్రజా సమస్యలు పై వివిధ అంశాలపై జరుగుతున్న వాటిపై తక్షణమే బీఆర్ఎస్ పార్టీ స్పందిస్తోంది మీడియా సమావేశాల ద్వారా వాటిని ఎండగట్టడం జిల్లా పార్టీ బృందం సమస్యలపై పరిశీలన చేయడం జిల్లా కలెక్టర్ సిపి ఉన్నత అధికారులకు వినతి పత్రాలు ద్వారా వాటిపై చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు స్పంది స్తుంది ఈ నేపథ్యంలో మరింతగా దూసుకు వెళ్లేందుకు కేడర్లో నూతన ఉత్తేజాన్ని ఇచ్చేందుకే కేటీఆర్ ఈ సమావేశానికి హాజరుకానున్నారు రెండు ప్రధాన అంశాలపై అవగాహన కల్పించడం రెండు పార్టీ బలోపేతానికి మరియు పార్టీ ఐక్యతగా ముందుకు వెళ్లేందుకు దిశా దశ ని నిర్దేశించడం ద్వారా ఖమ్మం జిల్లాలో తిరుగులేని శక్తిగా పార్టీ ముందుకు వెళుతుందని ఆశిద్దాం!

**వ్యాసకర్త..**
**బంకా మల్లయ్య.**
**బీఆర్ఎస్ నాయకులు**